

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట


## రాత్రికి రాత్రే డ్యూటీలు మార్పు..

- ఆ అధికారి అనుకుంటే ఏదైనా చేయగలడు
- వర్క్ అరేంజ్‌మెంట్ అంటూ ఇష్టానుసారంగా ఉద్యోగుల అక్రమ దోపిడి
- వార్త కథనాలతో కదిలిన అర్అండ్‌బి అధికారులు
- గుట్టు చప్పుడుగా కొన్ని ఏళ్లపాటు ఉద్యోగం ఒకరిది పనిచేసేది మరొకరు
- ఆయనకు అడ్డురాని ఎన్నికల కోడ్.. ఒక్కొక్కటిగా బయటపడుతున్న నిజాలు..
- నివేదిక ఇవ్వాలని ఆదేశించిన కూడా గుట్టు చప్పుడుగా లోలోపల ఉద్యోగుల అరేంజ్‌మెంట్



**వనపర్తి ప్రతినిధి మే 8 ప్రభాతవార్త:** ఉద్యోగులను వర్క్ అరేంజ్‌మెంట్ అంటూ అధికారికి ఇష్టం వచ్చినట్లుగా ఒకరోజు అక్కడికి ఒక రోజుకి ఇక్కడికి అన్న చందంగా నడుస్తున్న వ్యవహారం కళ్ల కనిపిస్తోంది. ఇటీవల అక్రమార్గంలో విధుల నిర్వహణ శీర్షికను వార్త ప్రచురించింది. ఏదో ఒకటి చిన్నపాటి పొరపాటి జరిగిందని రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో విలేకరులతో చర్చించడం హాస్యస్పదం. అక్రమ వీధి నిర్వాహణలో తన పాత్ర తీసిపోలేదని చెప్పాలి. వార్తలు వస్తే తప్ప కళ్ల తెరవని పరిస్థితిలో అధికారం ఉన్నాడంటే ఎంతటి వారినైనా ఆయన కనుసైకిల్లో పనిచేయాల్సిందే. చిరు ఉద్యోగులను వర్క్ అరేంజ్‌మెంట్ అంటూ ఒకరికి బదులు మరొకరు వచ్చినా కూడా నెల జీతం ఆపారు. కళ్లు మూసుకుని శాలరీ చేయడం కొన్ని ఏళ్ల పాటు నడుస్తున్న తతంగం. ఈ అధికారులు పర్యవేక్షణ బాధ్యతలను మర్చి అక్రమాలకు పాల్పడుతున్నాం. ఆయనకు ఎవరు లేరు సాటి. ఉత్తమ సేవలకు గుర్తింపు పొందిన అధికారులు ఎన్నో రోజులుగా నడుస్తున్న అక్రమ విధుల నిర్వహణ కారకులు అవడం వెనక ఉన్న అంతర్యం ఏంటని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**గ్యాంగ్ ఉమెన్ టు కాస్టీ స్లీపర్....**

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి గ్యాంగ్ ఉమెన్‌గా రహదారుల నిర్మాణం జరుగుతున్న సమయంలో ఎక్కడెక్కడ గుంతలు ఉన్నాయి. అంటే అక్కడ పనిచేయించాలి. ఇలాంటి విషయాలన్నీ నోట్ చేసి అధికారులకు ఇవ్వాలి. గ్యాంగ్ ఉమెన్ ఉద్యోగంలో పనిచేసే ఉద్యోగి ఎగ్జిక్యూటివ్‌ఇంజనీరింగ్ కార్యాలయంలో గంట సేపు పని చేసి ఆమె జీతం తీసుకోవడం కాస్టీ స్వీపర్‌గా కొనసాగించడం కార్యాలయ సిబ్బంది అవక్కయ్యారు. అన్ని తెలిసినా కార్యాలయ సిబ్బంది మౌనం ఉండడం వెనక కారణాలేంటో ఆ అధికారులకే తెలియాలి. ఇటీవల వార్త విలేకరు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారిని అడగడంతో ఆయన పొంతన లేని సమాధానం చెప్పడం ఒకటైతే ఆ ఉద్యోగికి పరోక్షంగా సహకరిస్తున్నట్లు కనిపిస్తోంది. డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి ఉద్యోగం భర్తది, విధి నిర్వహణ భార్యది పరిశీలనలో వార్త వచ్చిన మరుసటి రోజు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆయనకు సైతం మొక్కు బడితీరుగా నివేదిక సమర్పించడం , అన్ని తెలిసినా రహదారులు భవనాల శాఖ అధికారులు వర్క్ అరేంజ్‌మెంట్ అంటూ ఇష్టానుసారంగా అక్రమంగా వేతనాలు తీసుకోవడం పలు అనుమానాలకు తావానిస్తోంది.

**ఉద్యోగుల బదిలీలు...**
**ఎన్నికల కోడ్ అడ్డు రాదా...**

ఫోర్త్ క్లాస్ ఉద్యోగులను ఇష్టమొచ్చినట్లు బదిలీలు చేస్తూ ఎన్నికల నియమావళి పాటించకుండా అధికారి చేస్తున్న తప్పిదలాలను ఎవరు ప్రశ్నించకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఫోర్త్ క్లాస్ ఉద్యోగులను ఎన్నికల కోడ్ వర్తించదున్నట్లుగా రాత్రికి రాత్రి ఆర్డర్లు తయారు చేసి, ఎగ్జిక్యూటివ్ కార్యాలయం నుంచి డివిజన్ ఇంజనీరింగ్ కార్యాలయానికి డివిజనల్ ఇంజనీర్ కార్యాలయానికి సిబ్బందిని మార్చడం ఆయనకు సాటిలేరు. ఉన్నతాధికారులు కూడా వర్క్ ఇబ్బందుల్లో ఉన్నందున వర్క్ అరేంజ్‌మెంట్ కోసం తీసుకోవచ్చని చెబుతుండడం కోస మెరుపు. ఏం జరుగుతుందో తెలుసుకుంటా... సూపర్డెంట్ ఇంజనీర్ నర్సింగం ఏం జరిగిందో తెలియదు, సంబంధిత అధికారులకు తెలుసుకుని తదుపరి నివేదిక ఇస్తాం. అక్రమ విధి నిర్వహణ అనేది నాకు తెలియదు అలాంటి వేలు ఉంటే చర్యలు తీసుకుంటా.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు

**జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి**



చిట్యాల ఈవీఎం స్ట్రాంగ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి మే 8 ప్రభాతవార్త :** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బుధవారం రోజున వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి,ఐపిఎస్ చిట్యాల గ్రామ శివారులో గల మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన ఈవీయం స్ట్రాంగ్ రూం ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన రిజిస్టర్ ని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ ఎఆర్ వీరారెడ్డి,వనపర్తి డిఎస్పీ జై వెంకటేశ్వరావు వనపర్తి సిఐ నాగభూషణం,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ అప్పలనాయుడు రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి ఉన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలన్నీ..
# గారడీలే..!



రోడ్‌షో ప్రజలకు అభివాదం చేస్తున్న కేటీఆర్

- మార్పు అంటే ఇదేనా..?... కాంగ్రెస్ పాలనలో ఏమీ మారలేదు...
- కేసీఆర్ గురుకులాలను స్థాపిస్తే... సమర్థవంతంగా నడిపిన గొప్ప ఐపీఎస్ అధికారి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్
- అరచేతిలో వైకుంఠం చూపి ప్రజలను మోసం చేశారు...
- దేశంలో మత విద్వేషాలు, దేవుడి పేరుతో రాజకీయాలు...
- బహుజన బిడ్డ ఆర్ఎస్పీని పార్లమెంట్‌కు పంపుదాం...
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



రోడ్‌షోలో మాట్లాడుతున్న కేటీఆర్

**కల్వకుర్తి, మే 08 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు అభివృద్ధి చెందలేదని, రాష్ట్రంలో మార్పు రావాలి... మార్పు కావాలంటూ ప్రచారం చేస్తూ అమలు కానీ హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్పు వచ్చిందా... మార్పు అంటే ఇదేనా అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, వెల్దండ జెడ్పీటీసీ ధ్యావవిజితారెడ్డిలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. మినీస్టేడియంలో హెలిప్యాడ్ దిగిన కేటీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి అక్కడి నుంచి భారీ వాహన శ్రేణిలో పాలమూరు చౌరస్తాకు చేరుకొని పాలమూరు చౌరస్తా నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలన్ని గారడీలేనని, కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపి ఓట్లు వేయించుకొని ఎన్నికల్లో గెలిచి ప్రజలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ఐదు గ్యారంటీలు అమలు చేశారని చెప్పి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడుగడం విడ్డూరంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా గారడీ మాటలతో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ఎత్తులు వేస్తుందని, ప్రజలు దానిని గుర్తించి కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని దుయ్యబట్టారు. కేసీఆర్ గురుకులాలను స్థాపిస్తే సమర్థవంతంగా నడిపిన గొప్ప ఐపీఎస్ అధికారి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అని, ప్రజలందరు ఆయనను ఆదరించి పార్లమెంట్‌కు పంపిస్తే మన గౌరవం మరింత పెరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 12స్థానాల్లో గెలిస్తే మళ్లీ కేసీఆర్ పాలన వస్తుందని కేటీఆర్ తెలిపారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమి లేదని విమర్శించారు. బడే బాయి బీజేపీ అయితే చోటే బాయి కాంగ్రెస్ అని, నమో అంటే నమ్మించి మోసం చేయడం తప్ప మరొకటి కాదని మోడీ సర్కార్‌పై తనదైన శైలిలో కేటీఆర్ విరుచుకుపడ్డారు. అధికారంలోకి వస్తే ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో నేటికి వాట తీర్చలేదని, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్‌కు జాతీయ హోదా ఇవ్వకుండా ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అన్యాయానికి గురి చేసిన మాట వాస్తవం కాదా అని మోడీని ప్రశ్నించారు. దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం, మత విద్వేషాలను రెచ్చగొటడం తప్ప బీజేపీ పాలనలో ప్రజలకు చేసిందేమి లేదని మండిపడ్డారు. ఎన్నికల్లో బీజేపీకి, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. ఐపీఎస్ అధికారి, విజ్ఞానవంతుడు ఒక అధికారిగా ఎన్నో అద్భుతాలు సృష్టించిన వ్యక్తి ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ అని, 1000 గురుకులాలను కేసీఆర్ ప్రారంభిస్తే వాటిని సమర్ధవంతంగా నడిపిన యోధుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇలాంటి అభ్యర్థి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బరిలో నిలిచారని, ప్రజలందరు ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అనగారిన వర్గాలపై దాడి జరిగే కుట్ర ఉందని ఆయన పేర్కొన్నారు. బీజేపీకి ఓటేస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ కీర్తిని ప్రపంచ పటంలో ఉంచిన ఘనత కేసీఆర్‌ది అని, తెలంగాణ రాష్ట్రానికి భవిష్యత్తులో కాబోయే సీఎం కేటీఆర్ అని ఆయన జోస్యం చెప్పారు. కేసీఆర్ వచ్చిన తర్వాత అన్ని సంక్షేమ పథకాలు వచ్చాయని, రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత అన్ని పోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



రోడ్‌షోకు హాజరైన ప్రజానీకం

## పోస్టల్ బ్యాలెట్ గడువు పెంపు

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బి.యం సంతోష్**



**గద్వాల పత్రినిధి మే 8 ప్రభాతవార్త :** ఈనెల 10 తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ గడువు పెంపు పార్లమెంటు ఎన్నికల వీధులు నిర్వహిస్తున్న ప్రభుత్వం ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే విధంగా మరో రెండు రోజుల పాటు గడువును పొడగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బి.యం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల మిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా మరో రెండు రోజుల గడువు పొడిగిస్తున్నట్టు వెల్లడించారు.ఐడిఓసి లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లో ఈ నెల 10వ తేదీ వరకూ పోస్టల్ బ్యాలెట్లు సమర్పించవచ్చని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు అందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు తమ ఓటు హక్కును ఫెసిలిటేషన్ సెంటర్లో ప్రజాస్వామ్య బద్దంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.గత వారం రోజులుగా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఫెసిలిటేషన్ నే ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

## వనపర్తికి కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా రాక

**బహిరంగ సభ స్థలం దగ్గర బందోబస్తు ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి**



సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రక్షిత కే మూర్తి

**వనపర్తి ప్రతినిధి మే 8 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ నెల 11 వ తేదీన కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో నిర్వహించే భహిరంగ సభ, హెలిపాడ్,సభాస్థలి ప్రాంగణం,గ్యాలరీల ఏర్పాటులు పరిశీలించడమైనది. బందోబస్తు సంబంధించి పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ,ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని,విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటిం చాలని అధికారులకు సూచించారు.కేంద్ర హోం శాఖ మంత్రివర్యుల పర్యటన సజావుగా అయ్యే టట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఎస్పీ తో పాటు వనపర్తి అడిషనల్ ఎస్పీ ఏఆర్ వీరారెడ్డి డిఎస్పి వెంకటేశ్వరావు,వనపర్తి సీఐ నాగభూషణం,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ అప్పలనాయుడు,స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్ ,మల్లేష్ వనపర్తి టౌన్ ఎస్సైలు జయన్న,రామరాజు జిల్లా పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రతి ఆలయంలో ఘంటానాదం..

- ఐదు నిమిషాల పాటు నిర్వహించాలి
- గుడి గంటలు కార్యక్రమం విజయవంతం చేయండి
- విజ్ఞతతో, వివేకంతో ఓటు వేయండి ఎమోషనల్‌గా కాదు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 08 ప్రభాతవార్త :** బూత్‌లలో ఉండే ప్రతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గురువారం ప్రతి ఒక్కరూ సుమారు ఐదు నిమిషాల పాటు ఘంటానాదం చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు మనకు అగ్ని పరీక్ష అని, విజ్ఞతతో ఆలోచన చేసి వివేకం తోటి ఓటు వేస్తారా లేక ఎమోషనల్‌కు గురై అజ్ఞానంతో ఓటు వేస్తారా ఎటువైపు మన మహబూబ్‌నగర్ ఓటర్లు నిలుస్తారో చూడాలని ఆయన చెప్పారు. ఆ భగవంతుడు 70 ఏళ్లుగ మన వెనుకబాటు తనాన్ని తరిమివేసి అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని మన పాలమూరు ఓటర్లకు ఇచ్చారు. ఇన్నాళ్లు కరువుతో, వలసలతో నష్టపోయాం, ఇన్నాళ్లు మన పక్కన కృష్ణానది నీళ్ళు మనం వాడుకోవడానికి అవకాశం ఉన్నా వాడుకోవడానికి వీలు కాకపోయి రైతు కండ్లలో కారే కన్నీళ్లు చేశాం తప్ప ఇన్నాళ్ళు కరుణించిన దేవుడు లేడు. ఇప్పుడు ఆ దేవుడే కరుణించాడు. మన బాధలు చూసి చలించాడేమో అందుకే మన పాలమూరు మట్టిబిడ్డ రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టి ఎన్నోపూజలు చేస్తేనో కాని దొరకని ఫలం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి స్థానంలో ఉండడం, కరుణించి ఆ దేవుడే మన పాలమూరు అభివృద్ధికి వీలునామా రాసిండు, లక్ష కోట్ల రూపాయలతో ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేయమని, మరి ఇంతటి గొప్ప అవకాశం మన పాలమూరుకు వచ్చింది. ఇన్నాళ్లు శాపగ్రస్తులుగా ఉన్న మన పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు రేవంత్‌రెడ్డిని బలపరిచి ఓటు వేస్తారో, లేక అభివృద్ధికి సంబంధం లేని విషయాలతో అభివృద్ధికి విఘాతం కలిగిస్తారో, మనవ్రేలుతో మన కన్నును మనమే పొడుచుకుని భవిష్యత్తు తరాలను సైతం బాదపెట్టడం చేసిన వాళ్లు అవుతాం. కెసిఆర్‌ను మెదక్ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అందుకే ఏ ఎన్నికలు జరిగినా అక్కడ అప్రతిహతంగా విజయాన్ని సొంతం చేసుకున్నారు. కారణం ఏమిటంటే కెసిఆర్ సొంత జిల్లా కాబట్టి మెదక్ జిల్లాకు నిధులు వరదలా పారించారు. 50వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి ఎన్నో కంపెనీలు అక్కడ పెట్టించి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారు. మరి ఇప్పుడు మనకు అలాంటి అవకాశమే వచ్చింది, మన పాలమూరు జిల్లావాసి, మనరక్తం పంచుకోకపోయినా ఈ మట్టిలో -మిగతా3లో..

### పోలింగ్‌కు మౌళిక వసతులు
## ఏర్పాటు చేయాలి...

**- ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 08 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 13న నిర్వహించే ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి 12వ తేదీన ఎన్నికల సామాగ్రి అందించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలింగ్ సన్నద్ధతపై అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, డీఎంహెచ్ఓ ఎస్.ఈ ఎలక్ట్రిసిటి, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్, డీఈఓ, డీపీఓ, డీడబ్ల్యూఓ, మున్సిపల్ కమిషనర్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క రోజు ముందుగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల ద్వారా అందించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, పోలింగ్ సిబ్బంది కోసం తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి మంచి భోజన వసతులు కల్పించాలన్నారు. డిస్టిబ్యూషన్‌లో ఈవిఎం యంత్రాలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు కేంద్రాలకు కేటాయించిన ఈవీఎం యంత్రాలను సరిచూసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రిజర్వు పోలింగ్ సామాగ్రి, -మిగతా3లో..

## ఈనెల 18,19న తుల్జాభవాని జాతర..
### వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బంజారా నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 08 ప్రభాతవార్త :** జడ్చర్లలో ఈనెల 18,19వ తేదీలలో జరిగే తుల్జాభవాని అమ్మవారి జాతర కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌లను, కరపత్రాలను జడ్చర్ల 9వ వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహాన్, బంజారా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా చైతన్య చౌహాన్ మాట్లాడుతూ తన వంతు జాతర, పూజల భాగంగా ఛండీయాగం, హోమం, తన సొంత నిధులతో నిర్వహిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తుల్జాభవాని విగ్రహ ప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవం జరిగి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 18,19వ తేదీలలో తుల్జా భవాని జాతరలో భాగంగా చండీయాగం, పారాయణం, పల్లకిసేవ, బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా తుల్జాభవాని మాతా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్త బంజారా ప్రజలు గురువారం జరిగే బంజారాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని తుల్జాభవాని జాతర నిర్వహణపై తమ తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని జడ్చర్ల నియోజకవర్గ సంత్ శ్రీ సేవాలాల్, తుల్జాభవాని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న బంజారా నాయకులు

## పోస్టల్ బ్యాలెట్ ఈ నెల 10 వరకు పొడిగింపు...

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 08 ప్రభాతవార్త:** ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల (వీ.ఎఫ్.సి) ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈ నెల 10వ తేదీ వరకు గడువును పొడిగించిందని నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 08 నాటితో గడువు ముగియడంతో ఎన్నికల సంఘం మరో 2 రెండు రోజుల పాటు గడువు పొడిగించిందన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు మరో 2 రోజుల గడువు పెంచి అవకాశం కల్పించిందని, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పి.ఉదయ్‌కుమార్ సూచించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ..!!

**భూత్పూర్,మే 8,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎద్దుల నరేష్‌గౌడ్ కుటుంబాన్ని బుధవారం ఆ గ్రామానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌లు వెళ్లి మృతుడు నరేష్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంట జిల్లా మత్స్యకార



సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,మేకల సత్యనారాయణ,గ్రామ మాజీ సర్పంచి ఆకుల వెంకటయ్యతో పాటు నాయకులు బోల వెంకట్రాములు,ఆకుల రాములు,మాజీ సర్పంచి ఫసియోద్దిన్ ఇతర నాయకులున్నారు.

### కర్ణాటక పోలీస్,కేంద్ర బలగాల కోసం

## వసతి ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి

**వనపర్తి ప్రతినిధి మే 8 ప్రభాతవార్త :** ఈనెల 13 న జరగబోతున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా వనపర్తి జిల్లా ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు వచ్చుచున్న కేంద్ర సాయుధ బలగాల వసతి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి,ఐపిఎస్ బుధవారం పర్యవేక్షించారు.సంఘం ఫంక్షన్ హాల్ ,గంజిలో గల మార్కెట్ యాడ్ ను మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.బలగాలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు,సిఐ నాగభూషణం లకు ఆదేశాలు జారీ చేశారు.



## రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**మాగనూరు,మే 08 ప్రభాతవార్త :** తెలంగాణ రైతాంగానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు బాంధవుడుగా మారారని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు గవినోల్ల గోపాల్‌రెడ్డి అన్నారు. రైతుల ఖాతాల్లో రైతుబంధు నగదు జమచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశానుసారం బుధవారం నియోజకవర్గంలోని మాగనూరు మండలం నేరెడుగాంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి రైతులు పెద్ద ఎత్తున తమ మద్దతును తెలిపి పాలమూరు గళాన్ని పార్లమెంటులో వినిపించేలా చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, నాయకులు శివరామిరెడ్డి, దూళ్ల తిప్పయ్య, నరసింహారెడ్డి, నాగిరెడ్డి, రవిందర్, రాఘవరెడ్డి, మౌలాలి, జి. నరసింహారెడ్డి, అశోక్‌గౌడ్, శంకర్‌లింగం, కురువ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే చిట్టెం ఆధ్వర్యంలో చేరికలు

**మాగనూరు,మే 08 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి 39మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వడ్డె కళప్ప, బిజెపి పార్టీ తుంకూర్ బస్వరాజ్, రవిరెడ్డి, నర్సప్ప, ఉట్కూర్, ముష్టిరాజు, గొల్ల నరసప్ప, రామకృష్ణారెడ్డి, అంజప్ప, గడ్డం వెంకటేష్, గొల్ల శాంతప్ప, బోరకొండ మారుతి, కుర్ని మరెప్ప, నాగరాజుగౌడ్, కుర్ని మల్లేష్, కుర్ని నర్సింహులు, సిద్దురామ్ కడుమూర్ , మేస్త్రి చిన్న ఈడిగి వెంకటేష్, మొల్ల చందు, దొడ్డి మైముబ్, తెలుగు మహేష్, నర్సిరెడ్డి, ఎస్. రెడ్డి, కురువ చిన్న నరసప్ప, చాకలి బసవరాజ్, ఈడ్లూర్ బసన్న, పింజారి మాతర్ సాబ్, చాకలి బసవరాజ్, అక్కల మహమూద్, మహ్మద్, ఉట్కూర్ మల్లేష్, కుర్ని సిద్ధప్ప, దుబాయ్ మైబు తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో ఎన్నికల ఇంఛార్జి మద్దూరు సలీమ్, మక్తల్ మండల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ నరసింహగౌడ్, అనంత్‌రెడ్డి, ఎంపిటిసి కె. ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ఊశనప్ప, ఈశ్వర్ యాదవ్, గ్రామ అధ్యక్షులు జమీల్, ఎల్లలింగా, ముల్లామైబు, ఖలీల్, ఆశప్ప, సిద్దురెడ్డి, మొగులప్ప, శంకర్‌గౌడ్, గొల్ల శంకరన్న, ఖాజన్‌గౌడ్, శంకర్ పాల్గొన్నారు.

## కార్యకర్తలను విస్మరిస్తే తగిన బుద్ది చెబుదాం...

### 3వ సారి మోడీ ప్రధాని కావడం ఖాయం...

**వెల్దండ, మే 08 ప్రభాతవార్త:**గ్రామాల్లో బీజేపీ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించి కృషి చేశామని, నేడు కొందరు నాయకులు కార్యకర్తలను విస్మరిస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెబుతామని బీజేపీ నాయకులు చిందం కృష్ణయ్య, వై.విజయేందర్‌రెడ్డి, నక్కరకంటి శ్రీనివాసులు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 3వ సారి మోడీ ప్రధాని కావడం ఖాయమని, దేశమంతా బీజేపీ గాలి వీస్తుందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేసి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తున్నామన్నారు. కొందరు నాయకుల తీరు పార్టీకి నష్టం చేసే విధంగా ఉందని, ఇప్పటికైన వారి ప్రవర్తనను మార్చుకొని కార్యకర్తలందరిని కలుపుకొని ముందుకు సాగి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, కోఠి ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.



## ప్రజాశీర్వాద సభకు భారీగా తరలిరండి:జడ్పీటిసి

**మహ్మదాబాద్,మే 08 ప్రభాతవార్త :** నేడు మధ్యాహ్నం 12 గం.లకు దేశాయ్‌పల్లి చౌరస్తాలో గల పల్లవి ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ ఉంటుంది. ఈ కార్యక్రమం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగనుంది. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విచ్చేయనున్నారు. ఉమ్మడి గండీడ్ మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ కమిటి అధ్యక్షులు, పిఏసిఎస్ డైరెక్టర్‌లు, బిఆర్ఎస్ అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు అందరూ హాజరు కావాలని కోరారు.



## ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ సందర్భంగా గద్వాల

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలసదన్ నందు పండ్లు పంపిణీ...

**గద్వాల ప్రతినిధి మే 8 ప్రభాతవార్త :** రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జన్మదినమును ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆహ్వానం మేరకు గద్వాల పట్టణ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంట కవిత హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి,ఈ తర్వాత బాలసదన్ లోని అనాథ విద్యార్థిని విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి రమేష్,జిల్లా స్త్రీ ,శిశు సంక్షేమ అధికారి సుధారాణి,రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ మోహన్ రావు,జిల్లా శిశువు సంరక్షక అధికారి నరసింహ,జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యాలయ అధికారిని శోభ తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథి గంటా కవిత మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గడిచిన రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత ,నేడు ప్రపంచ వ్యాప్తంగా సామాజిక సేవకు పునరంకితం కావడం ఎంతో అభినందనీయమని,బుధవారం సర్ హెన్రీ దునాంట్ జన్మదిన సందర్భంగా గద్వాలలోని బాలసదన్ నందు అనాథ పిల్లలతో గడిపి,వారికి పండ్లను పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని,రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ఇంకా గద్వాల జిల్లాలో పురోగతి చెందాలని,అందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోని రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక నివేదికను సీనియర్ సివిల్ జడ్జి తో పాటు అధికారులకు పంపిణీ చేయడం జరిగింది.





బాలసదనంలో పండ్ల పంపిణీ చేస్తున్న జిల్లా జడ్జి గంట కవితా దేవి

# బిజెపితో ప్రజాస్వామ్యానికి ముప్పు సిపిఐ

### కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కౌన్సిలర్ సభ్యులు

**రేవల్లి,మే 8 ప్రభాతవార్త:**మతోన్మాద బిజెపిని ఓడించండి ఇండియా కూటమిని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఐ జిల్లా కౌన్సిలర్ సభ్యులు జె చంద్రయ్య అన్నారు. రేవల్లి మండలం తలపునూరు గ్రామంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సిపిఐ జిల్లా కౌన్సిలర్ సభ్యులు కామ్రేడ్ జే చంద్రయ్య జె రమేష్ గోపాలకృష్ణ లు హాజరు అయి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజాస్వామ్య మనుగడకు తూట్లు తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్య విలువల్ని మానవత్వాన్ని మంటగల్పుతోందని వారు ఆరోపించారు.మణిపూర్ లో మహిళలను వివస్రా చేసి ఊరేగించిన లాంటి సంఘటనలు దేశ ప్రతిష్టకు మారని మచ్చగా మిగిలిందని తెలిపారు.బిజెపి మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య కొట్లాటలు రగిలించే కుట్ర చేస్తుందని వారు ఆరోపించారు.ధరల నియంత్రణలో పూర్తిగా విఫలం అయిందని జిఎస్టి లాంటి పన్నులు తెచ్చి ప్రజలపై మరింత బారాలు మోపిందని కార్మికులకు పని దినాలు పని గంటలు పెంచి యజమానులకు లాభం చేకూర్చే విధంగా కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోట్లుగా రూపొందించారని తద్వారా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని వారు మండిపడ్డారు బిజెపి పాలనలో వచ్చే దినాలు పోయి సచ్చే దినాలు వచ్చాయని ఎద్దేవా చేశారు.బిజెపి బీఆర్ఎస్ రెండు ఒకే తాను గుడ్డలని బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించి నిరంకుశ పాలనతో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని తద్వారా తగిన మూల్యం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో చెల్లించుకుందని వారు తెలిపారు.మతోన్మాద బిజెపిని బిఆర్ఎస్‌ను ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యూసుఫ్ తలుపునూర్ గ్రామ కార్యదర్శి తిరుపతయ్య నాయకులు నారాయణ మహేష్,బాలరాజు,ఆసిఫ్,సురేష్, బాలస్వామి, మోహన్ రెడ్డి,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువు ఒక వజ్రాయుధం లాంటిది..

### చదువుకుంటే విజ్ఞానంతో పాటు ఉపాధి.. చైతన్య ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ప్రభు లింగం

**వనపర్తి ప్రతినిధి మే 8 ప్రభాతవార్త :** చదువు ఒక వజ్రాయుధం లాంటిదని,చదువుకుంటే విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రినిసపాల్ ఎ.ప్రభు లింగం అన్నారు.వనపర్తి పట్టణంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కాళాశాలలో (ఎంపిహెచ్‌డబ్ల్యూ) ప్రథమ సంవత్సరంలో ఫస్ట్ ర్యాంకు సానియా శిరీష 461,సెకండ్ ర్యాంకు 460,ద్వితీయ సంవత్సరంలో ఫస్ట్ ర్యాంకు సానియా 960,సెకండ్ ర్యాంకు సుష్మా 938 మార్కులు సాధించారు .ఈ సందర్భంగా బుధవారం కళాశాల యాజమాన్య సభ్యులు ర్యాంకులు సాధించిన విద్యార్థినీ ,విద్యార్థులకు శాలువా,భోకెలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ప్రినిసపాల్ ప్రభులింగం మాట్లాడుతూ విద్యార్థినీ ,విద్యార్థులు వృత్తి విద్యను ఎంచుకోవడం వల్ల తొందరగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు.భవిష్యత్తులో మంచిగా చదువుకొని కళాశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సభ్యులు బి.రామ్ రెడ్డి, ఎండి,చాంద్ పాష,సిబ్బంది అబ్దుల్ సాదిక్,శ్రీలక్ష్మీ,రేణుక లు పాల్గొని విద్యార్థినీ ,విద్యార్థులను అభినందించారు.




ఫస్ట్ ర్యాంకు సాధించిన సానియాను సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ప్రభు లింగం

# ఓటేయడం ప్రతి ఒక్కరి బాధ్యత:స్వీప్ నోడల్ అధికారి

### బూత్ అవగాహన గ్రూపుల కార్యక్రమాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 08 ప్రభాతవార్త :** బూత్ అవేర్‌నెస్ గ్రూపులతో మాట్లాడుతూ ఓటేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రతి ఇంట్లో ఒక్క ఓటు కూడా వ్యర్థం కాకుండా ఓటింగ్‌పై దృష్టి సారించాలని స్వీప్ నోడల్ అధికారి డా. శ్రీధర్ సుమన్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్లు ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో బూత్ అవగాహనా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్వీప్ కార్యక్రమాలు నడుస్తున్నాయని నోడల్ అధికారి డా. శ్రీధర్ సుమన్ మహబూబ్‌నగర్‌లోని రాజేంద్రనగర్‌లోని వ్యాపార సముదాయాల్లో, గృహ సముదాయాల్లో ఓటింగ్ స్లిప్‌ల పంపిణీని పర్యవేక్షించారు. బూత్ లెవల్ అధికారితో కలిసి పలువురు ఓటర్లతో మాట్లాడుతూ ఈనెల 13న నిర్వహించబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఓటరు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తీవ్రమైన ఎండను దృష్టిలో ఉంచుకుని సాయంత్రం 6 గం.ల వరకు ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వీప్ పర్యవేక్షణ బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి సిబ్బంది సందీప్, మాసూంబాబా, బాలరాజు, బూత్ లెవల్ అధికారి శివ తదితరులు పాల్గొన్నారు.




ఓటుపై అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారి శ్రీధర్ సుమన్

# కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

**ఆత్మకూరు మే 8 ప్రభాతవార్త :** మఖ్తల్ నియోజకవర్గంలోని ఉమ్మడి ఆత్మకూరు మండలానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోంది బుధవారం రోజు మండలంలోని మూలమల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేషన్ నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు నాగరాజుగౌడ్ మాజీ సర్పంచ్ రాజుకు శాలువా కప్పి కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మత విద్వేశాలు రెచ్చగొడుతున్న మతోన్మాద బిజెపి పార్టీని ఓడించేందుకు బిజెపి బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున యువకులు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరుగ్యారెంటీల అమలు కొనసాగించేందుకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్రారెడ్డి గెలుపుకు సహకారం అందించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.మాజీ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో 15 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మఖ్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ సీనియర్ నాయకులు రహమతుల్లా ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు మాజీ సర్పంచులు తుకారం నాయక్ ప్రకాష్ మచ్చేందర్ గౌడ్ ఎంపిటిసి సభ్యులు బీసన్న కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ రాజును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేశం నాగరాజుగౌడ్

# ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం..

**బిజినేపల్లి,మే 08 ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి సుదర్శన్ అన్నారు. నంది వడ్డేమాన్ గ్రామంలో బుధవారం ఐఎన్‌టియుసి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంది వడ్డేమాన్ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చినట్లు ఆయన వివరించారు. దీంతోపాటు గ్రామంలోని ప్రజలందరు వివిధ రకాలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఉచితంగా గ్రామంలోని ప్రతి ఒక్కరికి బిపి, షుగర్, కీళ్లనొప్పులు, నరాలు సంబంధిత పరీక్షలు, అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందజేశామని చెప్పారు. వేయి మందికి పరీక్షలు అందించడంతో పాటు అవసరమైన అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించినట్లు వివరించారు. ప్రజలకు ప్రతి ఏడాది ఉచిత క్యాంపు ఏర్పాటు చేసి ఆరోగ్య గ్రామంగా తయారు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మ్యాతరి సత్యం గ్రామస్తులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## అలంపూర్ ఎమ్మెల్యే వాహనం తనిఖీ...

**ఇటిక్యాల మే 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కార్యక్రమం ముగించుకొని వెళ్తుండగా జింకలపల్లి స్టేజిలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఎమ్మెల్యే వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు.



## వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



**ఖిల్లాగణపురం మే 8 ప్రభాతవార్త :** మంగళవారం అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని వీరన్న గట్టుపై వెలిసిన శ్రీ ఘన లింగేశ్వర భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో ఉదయం నుండి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు అనంతరం దాతల సహకారంతో భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని కమ్మరి గోపి తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



**వెల్దండ,మే 08 ప్రభాతవార్త:**మండల పరిధిలోని ఈదమ్మ బండ తాండకు చెందిన నేనావత్ హుమ్లీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యెన్నం భూపతిరెడ్డి, జక్కుల చిన్న జంగయ్యాయాదవ్‌లు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. కుటుంబాన్ని పార్టీ పరంగా అండగా ఉండి ఆదుకుంటామన్నారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ లాలునాయక్, అలీ, శ్రీనివాస్, మల్లేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పలువురు నాయకులు



**కల్వకుర్తిటౌన్, మే 08 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాచకొండ విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని జీఎస్సార్ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అధ్యక్షతన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు దామోదర్‌గౌడ్, భాస్కర్, ఐలేన్, లచ్చపతి, చంద్రయ్య, భీరయ్య, మల్లేష్, రాముడు, మల్లయ్య, ఆంజనేయులు, వెంకటయ్య, నాగయ్య, తారాసింగ్, కృష్ణయ్య, రవి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**తెల్కపల్లి,మే 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొండలరావు యాదయ్య, స్వామిరెడ్డిలు రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి ఆధ్వర్యంలో కేంద్రమంత్రి మురుగన్ సమక్షంలో బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేంద్రమంత్రి మురుగన్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, మండల కో ఆర్డినేటర్ బాబుసాగర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం...

## - పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

**వెల్దండ, మే 08 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు దాటిని హామీలను అమలు చేయలేకపోయిందని,



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

అధికారంలోకి రావడం కోసం అమలు కాని హామీలను గుప్పించి ప్రజలను నట్టేట ముంచురాని ఆయన దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి సబ్బండ వర్గాల సంక్షేమంతో పాటు రైతన్న అభివృద్ధికి పెద్దపీట వేసి రైతును రాజుగా చేయడానికి కృషి చేశారన్నారు. వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన సిద్దగోని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ విజితారెడ్డి, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, నాయకులు అనిల్‌కుమార్, చల్లా మధుసూదన్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం..

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**పెబ్బేరు మే 8 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుంది. మండలంలోని ఏటిగడ్డ శాఖపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు పలువురు బుధవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల చిన్నారెడ్డి ఏఐసిసి కోఆర్డినేటర్ డా.జిల్లెల ఆదిత్య రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డా.మల్లు రవి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్‌రాములు యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బుచ్చారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కోదండరాం రెడ్డి, అడ్వకేట్ కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సహదేవుడు, కృపారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఆశన్న నాయుడు, విజయవర్ధన్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, శ్రీనివాస్ యాదవ్, తిరుపతయ్య, సత్యనారాయణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, శ్రీకాంత్, రవి కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి చిత్రపటానికి క్షీరాభిషేకం

**మక్తల్,మే 08 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు, పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతగా మక్తల్ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా అందజేసిన నేపథ్యంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ. రవికుమార్, నేతలు కట్టా సురుష్‌గుప్తా ఇతర నేతల ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ నుంచి



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

అంబేద్కర్ చౌక్ వరకు వ్యాపారస్తులను కలుసుకుని ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయం వద్ద సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులసంక్షేమం కోసం వందశాతం కృషి చేస్తుందని అన్నారు. ఆగస్టు 15 తేదీలోగా రెండు లక్షల రుణమాఫీ ఖచ్చితంగా పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దీంతోపాటు ఈనెల 10వ తేదీ సాయంత్రం3 గం.లకు మక్తల్ పట్టణంలో జరగనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బూత్ కమిటి సమన్వయకర్తలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 25 మంది బిఆర్ఎస్‌లో చేరిక

**మక్తల్,మే 08 ప్రభాతవార్త :** పట్టణంలోని మూడో వారుడకు చెందిన 25 మంది యువకులు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి చూసి మళ్లీ సొంత గూటికి చేరుకుంటున్నట్లు యువకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వారికి అభినందనలు తెలిపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి వివిధ పార్టీల నాయకులను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహగౌడ్, వార్డు కౌన్సిలర్ జగ్గలి రాములు, సీనియర్ నాయకులు ఎండి సలీం, పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు, జుట్ల శంకర్, మహిపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట..!

## మహిళా సంఘాలకు కోటి వరకు రుణ పరిమితి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 08 ప్రభాతవార్త :** రేవంత్‌రెడ్డి సారథ్యంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం జైనల్లిపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు పెండింగ్ బకాయిలను ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాదు మహిళా సంఘాలకు కోటి రూపాయల వరకు రుణపరిమితి పెంచే విధంగా తగు ప్రణాళికలు సిద్ధం చేశారని ఆయన తెలిపారు. ప్రతి మహిళా సంఘానికి భవనాలు నిర్మించి ఇచ్చే బాధ్యత కూడా నాదే అని ఆయన స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలలో ప్రజలకు మేలు జరుగుతుందని, ఎన్నికల కోడ్ వల్ల కొన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి లబ్దిదారునికి అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి లబ్దిదారునికి అన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని ఆయన చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి, పేదల ఆత్మగౌరవం పెంచితే, మాయమాటలతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను మోసం చేశారని డబుల్ బెడ్‌రూం ఇండ్ల పేరుతో ట్రబుల్ చేశారని ఊరించి ఊరించి ఉత్తమాటలు చెప్పారని ఆయన ఆరోపించారు. నల్ల చట్టాలు తెచ్చి రైతులను నాశనం చేశారని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

ఇస్తానన్న హామీ గత పది సంవత్సరాలలో ఎక్కడ పోయిందని ఆయన ప్రశ్నించారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో జమ చేస్తానన్న హామీ ఏమోకానీ, ప్రతి పేదవాడి పేరును రెండు లక్షల అప్పు మాత్రం పెంచారని ఆయన ఆరోపించారు. మాటమీద నిలబడి, ఇచ్చిన మాటకోసం కట్టుబడే మన పాలమూరు బిడ్డ రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 32 వేల ఉద్యోగాలు ఇచ్చారని, అలాగే ఇంకా లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. నిరుపేదలకు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తే బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి ప్రయత్నాలు చేసింది కానీ, బిజెపి కుటిల యత్నాలు కాంగ్రెస్‌పార్టీ వ్యతిరేకించి కొట్లాడిందని అందుకే బిజెపి ప్రభుత్వం వెనుకడుగు వేసిందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పథకం క్రింద రూ. 400లకు పెంచుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ ఏకకాలంలో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. కానీ రైతు రుణమాఫీ చేస్తామని బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేస్తే, బిజెపి దృష్టిలో అసలు రైతులే లేరని ఆయన ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం నాలుగు వేల ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని ఆయన చెప్పారు. అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని గతంలోనే నిరూపణ జరిగిందని, ఇప్పుడు మన పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నాడు మనకు లక్ష కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే 10 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. విద్యా సంస్థలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు అన్ని అనుమతులు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగితే పాలమూరు స్వర్ణయుగంగా మారుతుంది. కాబట్టి రేవంత్‌రెడ్డి ఇంఛార్జిగా ఉన్న మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి బహుమతిగా ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, ఎన్‌పి వెంకటేష్, సిపిఎం కురుమూర్తి, మల్లు నర్సింహారెడ్డి, ఎల్పటి నర్సింహులు, వడ్డె నర్సింహులు, శ్రీనివాస్‌యాదవ్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజు, లక్ష్మమ్మ, సత్యమ్మ, తులసిరాం నాయక్, ఛత్రపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభతో శ్రేణుల్లో ఉత్సాహం..

## కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగాలపై కార్యకర్తల్లో పెరిగిన విశ్వాసం

## నడిగడ్డలో కాంగ్రెస్ పార్టీకి కలిసి రానున్న పార్లమెంట్ ఎన్నికలు

## అసెంబ్లీ ఎన్నికల్లో నడిగడ్డలో కొనసాగిన గులాబీ పార్టీ హవా

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి మల్లురవి గెలుపు కోసం ప్రతిష్టాత్మకగా తీసుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

**ఇటిక్యాల,మే 08 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డగా పేరుంది. మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇలా ఐదవ తేదీన ఇటిక్యాల మండలం ఎర్రవల్లి చౌరస్తాలో అలంపూర్, గద్వాల, వనపర్తి నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల ప్రచార జన జాతర బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో జన జాతర బహిరంగ సభలో కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రాగానే ప్రజలకు చేపట్టే సంక్షేమ పథకాలపై అలాగే బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని కార్యకర్తలకు స్పష్టంగా వివరించగా, అలాగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నా జాతర బహిరంగ సభలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలలో ఇప్పటికే 5 పథకాలు అమలవుతున్నాయని అలాగే ఆగస్టు 15 నాటికి 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, నడిగడ్డలో గట్టు, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాలు పూర్తి చేస్తామని, ఆర్డీఎస్ ప్రాజెక్టు ఆధునీకరణ పూర్తిచేసి రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తామని ఎర్రవల్లి చౌరస్తా నుండి రాయాచూర్ వరకు నాలుగు లైన్ల రహదారిని చేపడతామని అంతేకాక నడిగడ్డ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బహిరంగ సభలో కార్యకర్తలకు స్పష్టం చేశారు. దీంతో కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎర్రవల్లి చౌరస్తాలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభలో జాతర సభకు హాజరైన 3 నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున వేలాది మందిగా కార్యకర్తలు పాల్గొన్న సమావేశంలో హామీల వల్ల కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం నెలకొంది. ఎర్రవల్లిలో నిర్వహించిన జన జాతర బహిరంగ సభ విజయవంతం కావడంతో నడిగడ్డ కాంగ్రెస్ నాయకులలో కూడా ధీమా పెరిగింది. ఇదిలా ఉండగా 2023 నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం నడిగడ్డగా పిలవబడే అలంపూర్, గద్వాల 2 నియోజకవర్గాలలో గులాబీ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ రెండు నియోజకవర్గాలలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన సంపత్‌కుమార్, సరిత తిరుపతయ్య ఓటమి పాలయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నడిగడ్డ ప్రజలు ఆదరించకపోవడంతో ప్రస్తుతం మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేసిన మల్లురవి అనుభవం ఉన్న నాయకుడు రెండుసార్లు ఎంపిగా, ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి కావడం వల్ల మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఎలాగైనా పార్లమెంట్ ఎన్నికల్లో నడిగడ్డ నుండి ఎంపి అభ్యర్థి మల్లురవికి భారీ మెజార్టీ తీసుకొచ్చేందుకు ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, తిరుపతయ్య ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఒక అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ హవా నడిగడ్డలో కనిపించగా పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీకి కలిసి రానున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో కార్యకర్తలు ఇప్పటికే ప్రచారాలు ప్రారంభించగా ప్రచారానికి మరో నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవికి నడిగడ్డ నుంచి భారీ మెజార్టీ ఇచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో పని చేస్తున్నారు.

# హోం మంత్రి అమిత్ షా బహిరంగ సభ జయప్రదం చేయండి

## మాజీ ఎమ్మెల్సీ కె.జనార్ధన్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి మే 8 ప్రభాతవార్త :** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 11న వనపర్తి జిల్లా కేంద్రంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డిసిసిడి డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఒక ఓటు రెండు రాష్ట్రాల పేరిట బిజెపి తీర్మానం చేసిన మొదటి పార్టీ అని తెలంగాణ ఉద్యమంలో కూడా బిజెపి ముందడి పోరాడిందని,అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తామన్న బిజెపి హామీకి భయపడి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన తెలంగాణ బిల్లు 200 మంది బిజెపి ఎంపీల మద్దతుతోనే తెలంగాణ ఏర్పడిందని,మూడు పర్యాయాలు ఎమ్మెల్యే,మంత్రి,ఎంపీగా అవినితి మరకలేని సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పోతుగంటి రాములు కుమారుడైనా పోతుగంటి భరత్ ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని స్వయంగా ప్రధాని భరత్ ప్రసాద్ ను గెలిపించి ఢిల్లీ పంపించాలని ప్రచారం ప్రారంభిస్తే 11వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి గౌ.అమిత్ షా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభతో ప్రచారాన్ని ముగించడానికి వస్తున్నారని,హోం మంత్రి పర్యటన వనపర్తి లో ఉందంటే భరత్ ప్రసాద్ గెలుపు ఖాయం అయిపోయిందని ప్రజలందరూ పెద్ద



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జక్కా రఘునందన్ రెడ్డి

ఎత్తున పాల్గొని అమిత్ షా బహిరంగ సభను కాటేపల్లి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు స్థానికులు కాదని మల్లు రవి ఖమ్మం నాయకుడని ఎన్నికల్లో కనిపిస్తే మళ్ళీ కనబడే మల్లు రవికి ఓటు వేయడం శుద్ధ దండగేనని,ఐపిఎస్ కు రాజీనామా చేసి సిర్పూర్‌లో ఇల్లు కట్టుకొని నేను సిర్పూర్ స్థానికుడనని శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కెసిఆర్ కుటుంబం పై అనేక వ్యక్తిగత ఆరోపణలు చేసి నేడు కేవలం ఎంపీ టికెట్ కొరకై బహుజనులను కెసిఆర్ కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టాడని విమర్శిస్తూ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ప్రధానమంత్రి అభ్యర్థి నరేంద్రమోడీ ఉన్నారని,ప్రతిపక్షాలకు ప్రధానమంత్రి పేరు చెప్పుకోలేని దుస్థితి ఉందని ప్రభుత్వం ఏర్పటుకు అవసరమైన 272 సీట్లలో కూడా పోటీ చేయని కాంగ్రెస్ ఏ విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందో,యువరాజు రాహూల్ గాంధీ ఏ విధంగా పీఎం అవుతాడో కాంగ్రెస్ వారికే అర్థం కాక గ్రామల్లో కాంగ్రెస్ శ్రేణులు కూడా మోడీ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ,మిడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కోశాధికారి భాస్యేట్టి శ్రీను ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మండల అధ్యక్షులు సంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆలయంలో ఘంటానాదం..

మొదటి పేజీ తరువాయి భాగం..

పుట్టిన వాడు మన ఇంటి మనిషి కాబట్టి లక్ష కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారు. అందుకే తాను ముఖ్యమంత్రి స్థానంలో నిలిచిన మూడు మాసాలకే 10 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా కొడంగల్‌లో మెడికల్ కాలేజీ ఇంజనీరింగ్ కాలేజీ అగ్రికల్చర్ కాలేజ్, పాలిటెక్నిక్ కళాశాలతో పాటుగా మన పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కాలేజ్ లా కాలేజ్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు అన్ని అనుమతులు ఇచ్చారని, దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలకు సంబంధించి 4 వేల కోట్లతో లక్షా ముప్పైవేల ఎకరాలకు సాగునీరు అందించే కొడంగల్, నారాయణపేట,మక్తల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. పాలమూరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం 268 కోట్ల అనుమతులు ఇచ్చారని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆయన చెప్పారు. 25 వేల ఎకరాల ఫారెస్టు భూమిని ఇకో ఫారెస్టుగా అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ఆయన చెప్పారు. ఇన్ని అభివృద్ధి పనులు అనతి కాలంలోనే మన కళ్ళ ముందు కనిపిస్తున్న స్వర్గాన్ని కాదని ఏదో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చే వారిని నమ్ముతారా మన పాలమూరు ఓటర్లు ఆలోచించాలి. అభివృద్ధి లేమిని రూపుమాపేందుకు లభించిన అరుదైన అవకాశం అందిపుచ్చుకుని రేవంత్‌రెడ్డి పంపించిన మన పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించి రేవంత్‌రెడ్డికి బహుమతి ఇద్దామని ఆయన మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ఎన్‌పి వెంకటేష్, సిజె బెనహర్, సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్‌కు మౌళిక వసతులు

# ఏర్పాటు చేయాలి...

మొదటి పేజీ తరువాయి భాగం..

ఈవీఎం యంత్రాల సెక్టార్ అధికారుల వద్ద ఉంటాయని, పోలింగ్ సమయంలో సమస్యలు ఎదురైతే వెంటనే



సెక్టార్ అధికారులు రిజర్వు ఈవీఎం యంత్రాలతో భర్తి చేయాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి నీడ ఉండే విధంగా చర్యలు చేపట్టి కూలర్లు ఏర్పాటు చేయాలన్నారు. చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి బస్సుల ద్వారా రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి వారిని సంబంధిత పోలింగ్ సెంటర్లకు పోలింగ్ సామాగ్రితో సహా ఆయారూట్లలో రూట్ మ్యాప్ ప్రకారం పోలీస్ బందోబస్తుతో ఎన్నికల కేంద్రాలకు చేర్చాలన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వైద్య ఆరోగ్య శాఖ తరుపున ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వివిధ రకాల మాత్రలతో ఆశ, ఎఎన్ఎంలను అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ఓని ఆదేశించారు. పోలింగ్ ముందు రోజు నుంచి పోలింగ్ ముగిసే వరకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల సౌకర్యం కోసం ర్యాంపులు, వయో వృద్దుల కోసం వీల్‌చైర్స్‌ను అందుబాటులో డీడబ్ల్యూఓను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని మౌళిక వసతులు, టెంట్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు ఉండేలా సరిచేసుకోవాలని డీపీఓను రిటర్నింగ్ అధికారి ఆదేశించారు.

# బీడీ కూలి పెంపుకై పోరాటాలకు సిద్ధం కావాలి..

## బీడీ కార్మిక సంఘాల పిలుపు

**చిన్నచింతకుంట,మే 08 ప్రభాతవార్త :** బీడీ కార్మికులు ఐక్యంగా బీడీ కూలీ కొత్త వేతనాన్ని సాధించే వరకు పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జెఎన్ దేవదానం, తెలంగాణ బీడీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యాదగిరిలు పిలుపునిచ్చారు. బుధవారం ఆయా కార్మిక సంఘాల నేతలు చిన్నచింతకుంట, అల్లిపూర్ గ్రామాలలో వేరు వేరుగా బీడీ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు 9వ తేదీన బీడీ యజమాన్యాలతో కొత్తవేతనం, గ్రాటివిటీ, పిఎఫ్‌పైన చర్చలు జరగనున్నాయని వారు తెలిపారు. 1000 బీడీలకు సరిపడా కూలీ ఇవ్వకపోతే సమ్మెకు కూడా సిద్ధం కావాలని కార్మికులకు కోరారు. వేతనంతో పాటు గ్రాట్యుటీ, పిఎఫ్‌లపై వేరు వేరుగా చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. బీడీ కూలీ పెంపు చర్చలు చిన్నచింతకుంటలోనే జరపాలని కార్మికులు కోరుతున్నారని వారు తెలిపారు. ఆయా సమావేశాల్లో టిఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఖలీల్, కార్మికులు పాల్గొన్నారు.





బీడీ కార్మికుల సమావేశాల్లో ఆయా కార్మిక సంఘాల నేతలు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వట్టెం గ్రామస్తులు



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్న వట్టెం గ్రామస్తులు

**బిజినేపల్లి,మే 08 ప్రభాతవార్త :** నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ కాంగ్రెస్ ఒకటేనని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. వట్టెం గ్రామానికి చెందిన యాదవులు ముదిరాజ్‌లు దళితులు బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ నాటినుంచి నేటివరకు కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు కూడు, గూడు, గుడ్డ అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రవేశపెట్టిన ఆరు పథకాలు చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని చెప్పారు. శంకర్ వీరయ్య మావిళ్ల కృష్ణ, నాగయ్య, శాంతయ్య, నీళ్ల భీమయ్య, కురుమయ్య తదితరులను ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృత్‌రెడ్డి, మాన్యనాయక్,భగవంతుగౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా పట్టివేత కేసు నమోదు

**రేవల్లి మే 8 ప్రభాతవార్త :** రేవల్లి మండల పరిధిలోని తలుపునూరు తండాకు చెందిన మూడవత్ రేఖ్య బుధవారం ఉదయం 6 గంటల సమయంలో తన ఇంటి నుంచి 5 లీటర్ల సారాను తీసుకొని నడుచుకుంటూ తలుపునూరు గ్రామంలో అమ్మడానికి వెళ్తుండగా తగిన సమాచారం మేరకు బుధవారం ఉదయం ఆరు గంటల సమయంలో తలుపునూరు గ్రామ శివారులో పట్టుకోవడం జరిగింది.ఐదు లీటర్ల సారా పట్టుకొని రేఖ నాయక్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి రెడ్డి తెలిపారు.

### ఈదురుగాలులకు రోడ్డుకు అడ్డంగా

## విరిగిపడ్డ చెట్లు.. వ్యక్తికి గాయాలు

**లింగాల,మే 08 ప్రభాతవార్త :** రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ చెట్టును ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని లింగాల, కొత్తకుంటపల్లి మార్గ మధ్యలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జీల్టుపల్లి తండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్ పనులకోసం లింగాలకు వస్తుంటారని తెలిపారు. బుధవారం రాత్రి సమయం కావడంతో లక్ష్మణ్ నాయక్ తన త్రిచక్ర వాహనంపై తన సొంత గ్రామానికి వెళ్తున్నాడు. మంగళవారం రాత్రి ఉరుముల మెరుపులతో కూడిన వర్షం రావడం, అటూ ఈదురుగాలులకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి. మంగళవారం రాత్రి విరిగిపడ్డ చెట్లు బుధవారం రాత్రి వరకు కూడా రోడ్డుపై ఉన్న చెట్లను తొలగించలేదు. సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ సంఘటన జరిగిందని బాధితులు తెలిపారు. రోడ్డుపై విరిగిపడ్డ చెట్టును గమనించని లక్ష్మణ్ నాయక్ చెట్టును ఢీకొని రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి వాహనం దూసుకెళ్లింది. స్వల్ప గాయాలతో ఆ వ్యక్తి బయటపడ్డాడు. రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ చెట్టును అధికారులు, ప్రజా ప్రతినిధులు తొలగించాలని బాధిత కుటుంబ సభ్యులు, వాహనదారులు కోరారు.



స్వల్ప గాయాలతో బయటపడ్డ లక్ష్మణ్ నాయక్

## ఈదురు గాలికి నేలరాలిన మామిడి..

**బాలానగర్,మే 08 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం చిన్నరేవల్లి, పెద్దరేవల్లి తదితర గ్రామాల్లో ఈదురుగాలులకు మామిడి కాయలు నేలరాలాయి. మంగళవారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఆకాశంలో నల్లని మేఘాలు ఏర్పడి, ఈశాన్యం వైపు నుంచి భారీ ఎత్తున ఈదురుగాలులు వీచాయి. ఈ గాలుల దెబ్బకు బాలానగర్ మండలంలోని పలు గ్రామాలలో మామిడికాయలు నేలరాలి, మామిడితోట యజమానులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ విషయంపై ఆర్టికల్చర్ అధికారిని హిమబిందును ఫోన్ ద్వారా సంప్రదించగా , మండలంలోని పలు గ్రామాల్లో మామిడి నేలరాలిందని, మండలంలో మొత్తం 164 ఎకరాల్లో, 22 మంది రైతులకు మామిడితోటలు ఉన్నాయని, కానీ నష్టం 20 శాతానికి తక్కువగాఉందని, 30 శాతానికి పైగా నష్టపోయిన రైతులకు మాత్రమే ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి, వారికి ప్రభుత్వం నుంచి పరిహారం అందే విధంగా ప్రయత్నించాలని రైతులు వేడుకుంటున్నారు. నాకు ఆరు ఎకరాల్లో మామిడితోట ఉంది. మంగళవారం సాయంత్రం వీచిన ఈదురుగాలికి మామిడికాయలు మొత్తం నేలరాలి దాదాపు లక్ష రూపాయల నష్టం జరిగింది. ప్రభుత్వం నష్టపరిహారం అంచనా వేసి ఆదుకోవాలి.





నేలరాలిన మామిడికాయలు



కె.లింగం, రైతు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ..!!

**భూత్పూర్,మే 8,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎద్దుల నరేష్‌గౌడ్ కుటుంబాన్ని బుధవారం ఆ గ్రామానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌లు వెళ్లి మృతుడు నరేష్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంట జిల్లా మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళీధర్‌గౌడ్,మేకల సత్యనారాయణ,గ్రామ మాజీ సర్పంచి ఆకుల వెంకటయ్యతో పాటు నాయకులు బోల వెంకట్రాములు,ఆకుల రాములు,మాజీ సర్పంచి ఫసియొద్దిన్ ఇతర నాయకులున్నారు.



# 6 నెలల్లో రాష్ట్ర రాజకీయాలను శాసించేది కేసీఆరే..!

- అమలు కాని కాంగ్రెస్ హామీలు...
- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం
- మతవిద్వేషం తప్ప అభివృద్ధి లేని బీజేపీ పాలన..
- పార్టీకి వెన్నుపోటు పొడిచి బీజేపీలో చేరిన ఎంపీ రాములు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్....



అచ్చంపేట రోడ్‌షోలో మాట్లాడుతున్న కేటీఆర్

**అచ్చంపేట, మే 08 ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 12 సీట్లు గెలిస్తే 6 నెలల్లో రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారని, గుంపు మేస్త్రీ ఇంటికి వెళ్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అయితే తన సోదరి కవిత జైల్లో ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. మనుషుల మనసుల్లో విషం నింపి ప్రధాని మోడీ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి ప్రాంతీయ పార్టీలకే ఉందని, మైనార్టీల కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే అవుతుందన్నారు. మైనార్టీల కోసం కేసీఆర్ గురుకులాలు ప్రారంభించారని, కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసినప్పుడల్లా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలను నమ్మి ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించారని, కానీ హామీలు మాత్రం అమలు కాలేదన్నారు. పదేళ్లలో తెలంగాణకు మోడీ చేసిందేమి లేదని ఆరోపించారు. పేదలందరి ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని చెప్పి మోడీ మోసం చేశారన్నారు. కృష్ణా జలాల్లో పదేళ్లుగా తెలంగాణ వాటాను కూడా మోడీ తేల్చలేదని విమర్శించారు. పాలమూరుకు జాతీయ హోదా అడిగితే ఇవ్వలేదన్నారు. ఏం అడిగిన బీజేపీ నేతలు అయోధ్యలో రామ మందిరం నిర్మించామని చెబుతుంటారని కానీ కేసీఆర్ యదాద్రి ఆలయాన్ని నిర్మించలేదా, దానిని ఎప్పుడైన రాజకీయాలకు వాడుకున్నామా అని ఆయన నిలదీశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు రావాల్సిన కృష్ణా జలాల్లో వాటా తేల్చలేదని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా మోడీ కల్పించలేదని ఆయన దుయ్యబట్టారు. రాముడికి గుడి కట్టామని ఓట్లు వేయమని అడుగుతున్నారని, కేసీఆర్ యదాద్రి ఆలయాన్ని నిర్మించాము కానీ యదాద్రిని అడ్డం పెట్టుకొని ఓట్లు అడగలేదని, కేసీఆర్ కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతలను నిర్మించి చెరువులను బాగు చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆయన గుర్తు చేశారు. ఒక్క గుడి నిర్మించిన మోడీకి ఓటు వేయాలంటున్నారు మరి యదాద్రితో పాటు ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి వాటికి దేవుళ్ల నామకరణం చేసిన కేసీఆర్‌కు ఎన్నిసార్లు ఓటేయాలో ఆలోచించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన రాజ్యాంగాన్ని ఎత్తి అవతల పడేస్తామని బీజేపోళ్లు అంటున్నారని, బీజేపీకి మెజార్టీ సీట్లు వచ్చే పరిస్థితి లేదని, 400 సీట్లు వచ్చి మోడీ గెలిస్తే దేశంలో పెట్రో, డీజిల్ ధరలు రూ.400కు పెరగడం ఖాయమన్నారు. సిలిండర్ ధర రూ.5వేలు అవుతుందని, రూ.400లు ఉన్న సిలిండర్‌ను రూ.1200 చేశారని, లీటర్ పెట్రోల్ రూ.60ల ఉంటే దాన్ని రూ.105కు పెంచారని, ఈ దఫా బీజేపీ అధికారంలోకి వస్తే ధరలు మళ్లీ పెరగడం ఖాయమని, పేద ప్రజలను మోడీ నమ్మించి మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఐపీఎస్ అధికారి, విజ్ఞానవంతుడు ఒక అధికారిగా ఎన్నో అద్భుతాలు సృష్టించిన వ్యక్తి ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ అని, 1000 గురుకులాలను కేసీఆర్ ప్రారంభిస్తే వాటిని సమర్థవంతంగా నడిపిన యోధుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇలాంటి అభ్యర్థి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బరిలో నిలిచారని, ప్రజలందరు ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపాలని పిలుపునిచ్చారు. రాజకీయ నాయకులు బొచ్చెడు మంది ఉంటారు, పైసలు ఉన్నోళ్లు రాజకీయాల్లో వస్తుంటారు... ఒక పేద కుటుంబం నుంచి కష్టపడి చదువుకొని ఐపీఎస్ అయిన వ్యక్తి ఆర్ఎస్పీ అని, ఐపీఎస్ అధికారిగా ఏడేనిమిదేండ్ల సర్వీస్ ఉన్న కూడా అది వదిలిపెట్ట ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చారని, బీఆర్ఎస్ ఓడిపోయిన మన కోసం పార్టీలో చేరారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో బంఫరాఫర్‌లు ఆర్ఎస్పీకి ఇచ్చిన అవేవి పట్టించుకోకుండా మన కోసం బీఆర్ఎస్‌లోకి వచ్చారని కేటీఆర్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



రోడ్‌షోకు హాజరైన అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు

## డబ్బు, మద్యం పంపిణీపై నిఘా పెంచాలి..

**కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి**

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవినాయక్**

**మహబూబ్‌నగర్,మే 08 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం పంపిణీ,ఉచిత కానుకల పంపిణీ పై గట్టి నిఘా ఉంచాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు షవాంగ్ గ్యాచో భూటియా, ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లాకలెక్టర్ రవినాయక్‌తో కలిసి ఎక్సైజ్, పోలీస్, వాణిజ్య పన్నుల శాఖ, ఇన్‌కంటాక్స్ శాఖల అధికారులు ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి, ఎల్‌డిఎంతో సమావేశం నిర్వహించి ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న చర్యలపై చర్చించి సూచనలు చేశారు. చెక్‌పోస్టుల వద్ద అన్ని వాహనాలు తనిఖీ నిర్వహించాలని అన్నారు. బ్యాంక్‌లలో అనుమానిత లావాదేవీలు, గూగుల్‌పే, యుపిఐ, ఫోన్‌పే ద్వారా మల్టిపుల్ ట్రాన్సాక్షన్‌లపై బ్యాంక్ అధికారులు పరిశీలించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. బస్టాండ్, రైల్వేల ద్వారా డబ్బు, మద్యం రవాణాపై కూడా నిఘా ఉంచాలని అన్నారు. క్యూఆర్ కోడ్ కూపన్స్ ద్వారా చెల్లింపులపై కూడా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవినాయక్ మాట్లాడుతూ ఎన్నికలలో వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.




ఎన్నికల వ్యయ పరిశీలకులు



హాజరైన అధికారులు

## 2 లక్షల మెజార్టీతో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి గెలుపు..

**నాలుగువేల కోట్లతో గద్వాల అభివృద్ధి**

**నడిగడ్డ కాంగ్రెస్ పార్టీ హామీలకు మోసపోలేదు**

**అసెంబ్లీ ఎన్నికల్లో నడిగడ్డలో గులాబీ హవా కొనసాగింది**

**కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మవద్దు**

**ప్రజాసేవ కోసం ఆర్ఎస్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలి**

**ఇటిక్యాల,మే 08 ప్రభాతవార్త :** మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ఐపిఎస్ అధికారి ప్రజాసేవ కోసం పరితపించే నాయకుడు మహనీయులను ఆదర్శంగా తీసుకున్న వ్యక్తి అలంపూర్ ముద్దుబిడ్డ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను రెండు లక్షల మెజార్టీతో ఎంపి అభ్యర్థిగా గెలిపించాలని అలాగే గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి 4.125కోట్ల నిధులతో ఎంతో అభివృద్ధి చేశారని కాంగ్రెస్‌పార్టీ మోసపూరిత హామీలకు మోసపోకుండా నడిగడ్డలో గులాబీ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యేలను గెలిపించాలని ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ చేస్తున్న మోసపూరిత హామీలకు మోసపోవద్దని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ గద్వాల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం చేపట్టే కార్నర్ మీటింగ్‌కు మంత్రి కెటిఆర్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ధరూర్ మెట్టు నుండి పాత బస్టాండ్ వరకు పెద్ద సంఖ్యలో కార్యకర్తల సమక్షంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ కార్నర్ మీటింగ్‌లో మాజీ మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టారని నడిగడ్డలో గులాబీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించారని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నడిగడ్డ నుండి భారీ మెజార్టీతో పార్టీ బలపర్చిన ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు భారీ మెజార్టీ తేవాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చినహామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని, కాంగ్రెస్, బిజెపి పార్టీలో ఎన్నికల్లో ఇస్తున్న మోసపూరిత హామీలకు రైతులు ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఎన్నికల్లో ఇస్తున్న మోసపూరిత హామీలకు రైతులు, ప్రజలు మోసపోవద్దని తెలంగణ కోసం పోరాటం చేసిన కెసిఆర్‌ను గుర్తు పెట్టుకోవాలని గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో 300ల పడకల ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఏర్పాటు, నర్సింగ్ కళాశాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేసి 4125 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు నియోజకవర్గంగా చేశారని బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రజల మనిషిగా నిలిచారన్నారు. పార్లమెంటులో ప్రజల గొంతుకగా పార్లమెంట్ స్థానం అభివృద్ధి కోసం గళం వినిపించే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను నడిగడ్డ ప్రజలు ఆదరించి గులాబీ పార్టీని బలపరిచి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటుందని అలా జరిగితే ఎస్సీ, బిసి మైనార్టీ అణగారిన వర్గాల ప్రజలు రిజర్వేషన్లు కోల్పోతారని అబద్దాల రేవంత్‌రెడ్డికి మధ్య జరుగుతున్న పోరాటమని ఈ పోరాటంలో నిజం గెలవాలని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని తెలంగాణ కోసం పోరాటం చేసి సాధించిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి మాంత్రికుడు కెటిఆర్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందిందని రేవంత్‌రెడ్డి అహంకారానికి తెలంగాణ ఆత్మ గౌరవానికి జరుగుతున్న ఈ ఎన్నికల యుద్ధంలో ప్రజలు గెలవాలని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే ప్రజల గొంతుక అవుతానని ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కార్యకర్తలకు స్పష్టం చేశారు. మాజీ మంత్రి కెటిఆర్ రోడ్‌షోకు గద్వాల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున వేలాది మంది కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు. నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జడ్పీటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



రోడ్డు షోలో మాట్లాడుతున్న కెటిఆర్



బిఆర్ఎస్ నేతలతో కెటిఆర్

## తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలోకి మాజీ సర్పంచ్‌ల చేరిక



**మహ్మదాబాద్,మే 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి మాజీ సర్పంచ్‌లు బిజెపిలో చేరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు అయిన తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన పరమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. సంగయ్యపల్లి తండా మాజీ టిఆర్ఎస్ సర్పంచ్ చాందిభాయ, వెంకరెడ్డిపల్లికి చెందిన మాజీ కాంగ్రెస్ సర్పంచ్ వెంకటరెడ్డి, కంచంపల్లి గ్రామానికి చెందిన మాజీ టిఆర్ఎస్ సర్పంచ్ అంజిలయ్య తదితరులు టిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలో చేరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బిజెపి యువ నాయకులు తిరుమలేష్, మైబయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసులు, మున్నూరుచందు పాల్గొన్నారు.

## గోవిందా...శ్రీ కురుమూర్తి వాసా గోవిందా



**చిన్నచింతకుంట,మే 08 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన పల్లె ప్రజల ఆరాధ్య దైవం శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. బుధవారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ఉదయాన్నే శ్రీ కురుమూర్తి కొండకు చేరుకున్నారు. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు ప్రధాన మెట్లపై బారులు తీరి శ్రీ కురుమూర్తిస్వామిని దర్శించుకున్నారు. కొండపై గల శ్రీ లక్ష్మీదేవి అమ్మవార్లు, ఉద్దాల మండపం వద్ద స్వామివారి పాదుకలను దర్శించి భక్తులు పునీతులయ్యారు. భక్తుల గోవింద నామస్మరణలతో శ్రీ కురుమూర్తి గిరులు పులకరించాయి.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న యువకులు

**బిజినేపల్లి,మే 08 ప్రభాతవార్త :** నంది వడ్డెమాన్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన చాకలి లక్ష్మమ్మ కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబం కావడంతో డీలర్ రాజేష్, జనుంపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్, శివ, పి. శివ తదితరులు పాల్గొన్నారు.